

స్వాతంత్య్ర వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు



కవి నన్నయ్య వేషధారణలో నృత్యం చేస్తున్న విద్యార్థి

అల్లూరి సీతారామరాజు వేషధారణలో విద్యార్థి

అకట్టుకున్న నృత్య ప్రదర్శన

దీఆర్‌డీఏ స్టాల్ వద్ద వివరాలు తెలుసుకుంటున్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్

రాణిరుద్రమదేవి వేషధారణలో నృత్యం చేస్తున్న విద్యార్థిని



నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న అతిథులు



మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

సకల జనుల సంక్షేమానికి అగ్రతాంబూలం

- వ్యవసాయ రంగం, ఆరు గ్యారెంటీల అమలుకు అధిక ప్రాధాన్యం
- విద్య, వైద్యం, సామాజిక న్యాయానికి పెద్దపీట
- స్వాతంత్య్ర వేడుకల్లో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి



జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీ తదితరులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సకల జనుల సంక్షేమానికి అగ్రతాంబూలమిస్తున్నదని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. విద్య, వైద్యానికి కూడా ప్రాధాన్యతనిస్తూనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదన్నారు. ప్రణాళికాబద్ధమైన విధానాలు, ఆర్థిక క్రమశిక్షణతో సమష్టిగా ముందడుగు వేసి మంచి ఫలితాలు సాధిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

స్వాతంత్య్ర వేడుక లు గురువారం నాగర్‌కర్నూల్‌లో అట్టహాసంగా జరిగాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 10గంటలకు ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన తర్వాత ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పథకాలను అమలు చేస్తోందన్నారు. డిసెంబరు 28 నుంచి ప్రజా పాలనను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు సర్వ విధాలా కృషి చేస్తోందన్నారు.

● వ్యవసాయ రంగానికి పెద్దపీట

రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తోందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో యాసంగి పంటకు సంబంధించి 7లక్షల 38వేల ఎకరాలకు 369.21కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, దీని వల్ల 3లక్షల 6వేల మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. రైతు రుణమాఫీ కింద ఇప్పటి వరకు 77వేల 281మంది రైతులకు 562.33కోట్ల రూపాయలను మాఫీ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు.

వ్యవసాయాన్ని బలోపేతం చేసేందుకు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను సత్వరం పూర్తి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో 4లక్షల 51వేల ఎకరాల్లో ఇప్పటి వరకు 3లక్షల 7వేల ఎకరాలకు సాగునీరివ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా అచ్చంపేట, ఉప్పునుంతల మండలాల్లో 15వేల ఎకరాలకు సాగునీరందించడానికి పులిజాల నుంచి చంద్రసాగర్ చెరువు వరకు 15కిలో మీటర్ల బ్రాంచ్ కెనాల్ నిర్మాణం కోసం 107.20కోట్ల రూపాయలతో కూడిన పరిపాలన అనుమతులను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అచ్చంపేట లిఫ్టు ఇరిగేషన్ స్టేజ్-1 పనుల్లో భాగంగా తెలకపల్లి, ఉప్పునుంతల, లింగాల, బల్మూరు, అచ్చంపేట మండలాల్లోని 61గ్రామాల పరిధిలోని 57వేల 200ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించడానికి 1534.50 కోట్ల రూపాయలతో అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్ జిల్లాల్లో 12.30లక్షల ఎకరాలకు సాగునీరందించే ఈ పనులను రికార్డు సమయంలో పూర్తి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

● విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయంగా వ్యవహరించి విద్య, వైద్య రంగాలపై ప్రధానంగా దృష్టి సారించడం హర్షణీయమైన పరిణామమన్నారు. ఈ ఏడాది జిల్లాలో మాతా శిశు సంరక్షణ ద్వారా గర్భిణులు 9242మందికి టీటీ ఇంజక్షన్లు ఇచ్చామని, 7277 మంది గర్భిణులకు నాలుగుసార్లు పరీక్షలు నిర్వహించి రక్తహీనత నివారణ కు ఐర న్, ఫోలిక్ మాత్రలు ఇచ్చామన్నారు. వారికి 24గంటల పాటు అత్యవసర వైద్య సేవలందించడానికి నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రి, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్‌లల్లో 24గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని చెప్పారు. ఈ ఏడాది జిల్లాలో 7507కాన్పులు జరగగా 5679మంది కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరగడం విశేషమన్నారు. జిల్లాలో మొత్తం 816 ప్రభుత్వ పాఠశాలల్లో 53వేల 804మంది విద్యార్థులు నమోదు కాగా కేజీబీవీల్లో 6వేల మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాలల్లో 1115మంది విద్యనభ్యసిస్తున్నారని చిన్నారెడ్డి తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా 768 పాఠశాల ఎంపిక కావడం జరిగిందని, వీటిలో వివిధ అభివృద్ధి పనుల కోసం 3కోట్ల 17లక్షల రూపాయలు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద 4వేల 353మంది విద్యార్థులకు 2.90కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణ కూడా బేషుగ్గా ఉందని ఆయన కితాబునిచ్చారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అనేక కార్యక్రమాలు పర్యాటక అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. ఇందులో భాగంగా 10కోట్ల రూపాయలతో నల్లమలలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు.

స్వాతంత్య్ర వేడుకల్లో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘు నాథ్, అదనపు కలెక్టర్ సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, జిల్లా ఫారెస్టు అధికారి రోహిత్‌గోపిడీ, జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కిరణ్ కుమార్, నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్, సీఐ కనకయ్య, ఎస్ఐ గోవర్ధన్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుపై ప్రత్యేక దృష్టి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన 48గంటల్లోనే మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కల్పించిన ఉచిత ప్రయాణ సదుపాయం ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 2కోట్ల 76లక్షల 50వేల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుని 641కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారన్నారు. 500రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే పథకం ద్వారా లక్షా 3వేల 662మంది వినియోగదారులు లబ్ధి పొందుతున్నారని ఆయన స్పష్టం చేశారు. గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల లోపు విద్యుత్ వాడే 90వేల 447మంది గృహ వినియోగదారులందరికీ జీరో బిల్లులు అందాయన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు నుంచి పది లక్షలకు పెంచడం ద్వారా ఇప్పటి వరకు 60వేల 541మందికి ప్రయోజనం చేకూరిందని దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క నాగర్‌కర్నూల్ జిల్లాలోనే 132కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసిందన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నాగర్‌కర్నూల్ టౌన్ : భారత దేశ స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేశభక్తి ఉట్టిపడేలా నాగనూలు కేజీబీవీ, నాగర్‌కర్నూల్ బాలురు ఉన్నత పాఠశాల, ఐనోలు గిరిజన గురుకుల పాఠశాల, తెల్కపల్లి కేకే హైస్కూల్, నాగర్‌కర్నూల్ కాకతీయ హైస్కూల్ విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు.

నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శనకు ఐనో లు గిరిజన గురుకుల పాఠశాల, తెల్కపల్లి కేకేరెడ్డి హైస్కూల్ విద్యార్థులకు సంయు క్తంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షుడు జి.చిన్నారెడ్డి చేతుల మీదుగా మొ దటి బహుమతి అందుకున్నారు. మిగతా మూడు పాఠశాలల విద్యార్థులకు కలిపి ద్వితీయ బహుమతి అందజేశారు.

● ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్

స్వాతంత్య్ర వేడుకల్లో వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో ప్రదర్శించి శకటాలు ఆకట్టుకున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రదర్శించిన శకటం ప్రథమ బహుమతి అందుకుంది. అలాగే వ్యవసాయం, గిరిజన సంక్షేమం, ఎస్సీ సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు వయోవృద్ధులు సంక్షేమం, వైద్యశాఖలతో పాటు భరోసా సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి జి.చిన్నారెడ్డితో పాటు కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ స్టాల్స్‌ను సందర్శించి ఆయా శాఖల నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

స్వాతంత్య్ర సమరయోధుల జీవితాల నుంచి యువత స్ఫూర్తి పొందాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ (ఆంధ్రజ్యోతి): స్వాతంత్య్ర సమరయోధుల జీవితాల నుంచి యువత స్ఫూర్తి పొందాలని, భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం స్వరాజ్య యోధులు తమ జీవితాలను త్యాగం చేశారని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఆవరణలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ బదావత్ సంతోష్, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలతో వారికి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్య్ర ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల నుంచి యువత స్ఫూర్తి పొందాలని, తద్వారా నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆకాంక్షించారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసమని కలెక్టర్ అన్నారు. వివక్షలకు తావులేని సమాజ నిర్మాణమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధికి పునరంకితం అవుదామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అదనపు కలెక్టర్ సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సంతోష్



నాగర్‌కర్నూల్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థులు

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు మృతి

- వారిలో ఉమ్మడి జిల్లాకు చెందిన వారు ముగ్గురు
- ఉండవల్లి వద్ద ఆటోను ఢీకొన్న కంటెయినర్
- హైదరాబాద్‌లో తుఫాన్‌ను ఢీకొన్న కారు



మృతి చెందిన లక్ష్మీదేవి, రమాదేవి, హైదరాబాద్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన తాజ్ పాషా(ఫైల్)

అలంపూర్ చౌరస్తా/ఆత్మకూరు, ఆగస్టు 15: జోగుళాంబ గద్వాల జిల్లా, హైదరాబాద్‌లో గురువారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు మృతి చెందారు. వారిలో ఉమ్మడి జిల్లాకు చెందిన వారు ముగ్గురు ఉన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై కూలీలతో వెళ్తున్న ఆటోను అతి వేగంతో వస్తున్న కంటైనర్ లారీ వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆస్పత్రిలో మృతి చెందారు. 15 మంది గాయపడ్డారు. ఎస్ఐ శ్రీనివాస్ నాయక్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్నూలు జిల్లా పేపర్ మిల్లు తాండ్రపాడు గ్రామానికి చెందిన 17 మంది మహిళా కూలీలు గురువారం ఉదయం అదే గ్రామానికి చెందిన ఆటోలో ఉండవెల్లి మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలోని వ్యవసాయ పొలానికి కూలీ పనులకు బయలు దేరారు. 44వ జాతీయ రహదారిపై వరసిద్ధి వినాయక పత్తి మిల్లు సమీపంలో వీరు ప్రయాణిస్తున్న ఆటోను రాజస్థాన్‌కు చెందిన కంటైనర్ లారీ ఐరన్‌లోడ్‌తో హైదరాబాద్ వైపు వెళ్తూ వెనుక నుంచి ఢీకొట్టడంతో బోల్తాపడింది. ఆటోలో డ్రైవర్ పక్కన కూర్చున్న లక్ష్మీదేవి (56) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. హైవే, 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ నరసింహులు, రమాదేవి, అనిత, ప్రియాంక, నందిని, రాధలతో పాటు మరో 11 మందిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రమాదేవి(40) మృతి చెందింది. మరో ముగ్గురు ప్రియాంక, నరసింహులు, అనిత పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడని, అతడిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

హైదరాబాద్‌లో జరిగిన ప్రమాదంలో..

ఆత్మకూరు: దైవ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వనపర్తి జిల్లా ఆత్మకూరుకు చెందిన ఒకరు, కర్నూలు జిల్లాకు చెందిన అతని బంధువులు ఇద్దరు చనిపోయారు. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని మందుల షాపులో పని చేసే రాజేష్ కుటుంబం, బంధువులతో కలిసి బుధవారం యాదగిరిగుట్టకు వెళ్లారు. తుఫాన్‌తో పాటు మరో ఎర్టిగా వాహనాన్ని అద్దెకు తీసుకుని 21 మంది దర్శనానికి బయల్దేరారు. దర్శనం చేసుకొని, రాత్రి అక్కడే ఉన్నారు. గురువారం ఉదయం సువర్ణగిరి పుణ్యక్షేత్రాన్ని సందర్శించి, ఆత్మకూరుకు బయల్దేరారు. పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద వెనుక నుంచి వచ్చిన కారు తుఫాన్ వాహనాన్ని ఢీకొంది. డ్రైవింగ్ చేస్తున్న ఆత్మకూరుకు చెందిన తుఫాన్ యజమాని తాజ్ పాషా(36), రాజేష్ భార్య సోదరి వరలక్ష్మి(40), ఆమె మనువడు ఐదు నెలల బాలుడు అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన వారిలో మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన మరో ఎనిమిది మందిని శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

హెచ్‌సీఏ టోర్నీలో జిల్లా జట్టు సత్తాచాటాలి

▸ ఎండీసీఏ సెక్రటరీ రాజశేఖర్

▸ అండర్-16 ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఆగస్టు 15 : హెచ్‌సీఏ క్రికెట్ టోర్నీలో జిల్లా జట్టు సత్తా చాటాలని జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. నేటి నుంచి ఈనెల 24 వరకు హైదరాబాద్‌లో జరగనున్న హెచ్‌సీఏ అండర్-16 ఇంటర్ స్కూల్ కాలేజెస్ క్రికెట్ టోర్నీకి పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేశారు. గురువారం బోయపల్లి సమీపంలో గల ఎండీసీఏ మైదానంలో జట్టు స భ్యులను అభినందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రాబబుల్స్ జట్టు ఎంపిక చేసి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తుది జట్టుకు ఎంపిక చేశామని తెలిపారు. టోర్నీలో చక్కటి ప్రతిభ కనబరిచి జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలన్నారు. హెచ్‌సీఏ టోర్నీలో మహబూబ్‌నగర్ జట్టు అనేక విజయాలు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను జిల్లా క్రికెట్ సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎండీసీఏ శిక్షణ శిబిరాల్లో ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులు వెలుగులోకి వచ్చారన్నారు. ఎండీసీఏ ఉపాధ్యక్షుడు సురేష్‌కుమార్, కోచ్ సాయి పాల్గొన్నారు.



హెచ్‌సీఏ అండర్-16 టోర్నీకి ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు క్రీడాకారులు

హెచ్‌సీఏ అండర్-16 టోర్నీకి ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు

అంకిత్‌రాయ్, బి.సాయిచరణ్, పి.రామ్‌కుమార్‌చారి, నవల్-ఉర్-రహెమాన్, స య్యద్ ఫైజన్, దక్ష పటేల్, అఖిల్, కె.భరత్, శ్రీహర్ష, డి.అభినవ్, కాన్షిక్‌గౌడ్, మణి చరణ్, అక్షయ్‌సాయి, అభినయ్‌తేజ, ప్రణవ్‌కుమార్ జట్టుకు ఎంపికయ్యారు.

అదుపు తప్పి వాటర్ ట్యాంకర్ బోల్తా

ఊర్కొండ, ఆగస్టు 15: అదుపు తప్పి వాటర్ ట్యాంకర్ బోల్తా పడిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో గురువారం చోటుచేసుకుంది. బాధితుడు రాచాలపల్లి గ్రామానికి చెందిన చంద్రకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాచాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాల్య తండా నుంచి నీటి ట్యాంకర్‌ను తీసుకొని మండల కేంద్రానికి వస్తున్న క్రమంలో ఊర్కొండ శివారులో ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తా పడిందని అన్నారు. దాంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదని తెలిపారు.

కోళ్ల దాణా లారీ బోల్తా

గండీడ్, ఆగస్టు 15 : కోళ్ల దాణా లారీ బోల్తా పడిన సంఘటన మండల పరిధిలోని రంగారెడ్డి పల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. డ్రైవర్ ఆకాష్, క్లీనర్ తెలిపిన వివరాలు ఉన్నాయి. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో నాందేడు నుంచి చెన్నైకి కోళ్ల దాణాను లారీలో తీసుకువెళ్తుండగా డ్రైవర్ నిద్రలోకి జారుకున్నాడు. దీంతో లారీ అదుపుతప్పి వరి పొలంలో బోల్తాపడింది. డ్రైవర్, క్లీనర్‌లకు ప్రమాదం తప్పింది.



రంగారెడ్డిపల్లి సమీపంలో బోల్తా పడిన లారీ

వ్యక్తి అదృశ్యం, కేసు నమోదు

కేటీదొడ్డి, ఆగస్టు 15 : జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్సై శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తెలుగు తులసీరామ్ (50) ఈనెల ఆరో తేదీన తన పొలం నుంచి ఇంటికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులతో చెప్పి వెళ్లాడు. నేటి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో గురువారం తులసీరామ్ కుమారుడు తెలుగు పరుశరాముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమూనాల సేకరణ.. నామమాత్రమే

» విత్తనాలు, ఎరువుల నాణ్యతపై నిర్లక్ష్యం

» ఎరువుల్లో 250 శ్యాంపిల్స్‌కు తీసింది 45 మాత్రమే

పాలమూరు, ఆగస్టు 15 : ప్రభుత్వం రైతులకు మేలు చేయాలంటే మొదట చేయాల్సింది విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల్లో నకిలీని అరికట్టాలి. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరైన సమయంలో రైతులకు అందిస్తే దిగుబడి మంచిగా సాధించి రైతులకు మేలు చేకూరుతుంది. దానికోసం వ్యవసాయ శాఖ చేయవలసిందంతా ఆయా విత్తనాలు, ఎరువులు, పురుగు మం దుల నమూనాలు సేకరించి నాణ్యమైన వాటిని గుర్తించి రైతులను అప్రమత్తం చేయాలి. నేడు ఖరీఫ్ సీజన్ సగం దాటిపోతున్నా వ్యవసాయశాఖ ఆ వైపు అడుగులు వేయ లేదు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల్లో నకిలీని గుర్తుపట్టే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఈ ఏడాది లక్ష్యంలో సుమారు 50శాతం నేటికీ పూర్తి చేయకపోవటమే దానికి నిదర్శనం. ఎరువుల్లో ఏడాదికి 250 నమూనాలను మే, జూన్, జూలై వరకు 82 తీయాల్సి ఉండగా 68 మాత్రమే తీశారు. విత్తనాలు సుమారు 280కు 76తీ యాల్సి ఉండగా కేవలం 68 మాత్రమే తీశారు. పురుగు మందులు ఏడాదికి 73 లక్ష్యం ఉంటే అందులో ఇప్పటి వరకు 22 తీయాల్సి ఉంది, 15 మాత్రమే సేకరించారు. బహిరంగ మార్కెట్‌లో రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యమైనవో, నకిలీవో తేలాలంటే నమూనాల సేకరణ అధికంగా జరగాలి. అది వ్యాపారస్థలంలోనే జరగాలి. గతంలో సుమారు 400 నమూనాలు సేకరించి ల్యాబ్‌కు ఏవోలు పంపితే అందులో 40శాతం శ్యాంపిల్స్ విఫలమ వటంతో కొంతమందిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపారు. భూత్పూర్ మండలంలో గతేడాది 66 శ్యాంపిల్స్ తీయగా 12 విఫలమయ్యాయి. ఈ ఏడాది 66 నమూనాలకు ఇప్పటికీ 44 తీయగా అందులో ఆరు విఫలమయ్యాయి

నమూనాలు ఎంత ఎక్కువ తీస్తే అంత మంచిది

రైతులకు మేలు జరగాలంటే విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నమూనాలు అధికంగా సేకరించి ల్యాబ్‌కు పంపాలని నిపుణులు చెబుతున్నారు. దానివల్ల నకిలీలను అరికట్టే అవకాశం ఎక్కువ ఉంటుందంటున్నారు. అసలు నమూనాలు తీయకపోవటం నకిలీలు అమ్మే వారికి తోడ్పడటమేనని చెబుతున్నారు. ఎరువుల్లోని మైక్రో న్యూట్రేట్స్, మ్యాక్రోన్యూట్రేట్స్‌లో నమూనాలు సేకరించాలి. మిక్సర్ ఫర్టిలైజర్స్‌గా పేర్కొనే ఎరువుల్లో ఎక్కువ నకిలీలు వచ్చే అవకాశం ఉన్నందున వాటిల్లో సుమారు 90శాతం నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపాలి. గతంలో మైక్రో న్యూట్రేట్స్, మ్యాక్రోన్యూట్రేట్స్ నమూనాల్లో కొన్ని విఫలమైనట్లు తెలుస్తోంది. ఇప్పుడు అసలు ఆ నమూనాల జోలికి అధికారులు వెళ్లలేదని తెలుస్తోంది.



జడ్చర్లలో పట్టుబడిన నకిలీ విత్తనాలను ప్రదర్శిస్తున్న వ్యవసాయాధికారులు (ఫైల్)

విత్తనాల్లో ఫెయిల్యూర్ ఎక్కువ

గత ఏడాది విత్తనాలకు సంబంధించిన వందశాతం శ్యాంపిల్స్ తీస్తే అందులో అనేకం విఫలమయ్యాయి. జడ్చర్ల-2, భూత్పూర్-12, దేవరకద్ర-2 విత్తన కంపెనీకి చెందిన మిర్చి, మరో రెండు కంపెనీల పత్తి విత్తనాలు విఫలమయ్యాయి. పురుగు మందుల నమూనాలు గత ఏడాది 73కు మొత్తం తీశారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల శ్యాంపిల్స్ తీసే విషయంలో అధికారుల్లో నిర్లక్ష్యం కొరవడినట్లు కనిపిస్తోంది. ఇప్పటికైనా నమూనాలు సేకరిస్తే రాబోవు రోజుల్లో రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది.

కణతి మాంసం పట్టివేత

» ముగ్గురి రిమాండ్



పట్టుబడిన ముగ్గురు నిందితులు

అమ్రాబాద్, ఆగస్టు 15 : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం వంగురోనిపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు అమర్చి కణతిని చంపిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అమ్రాబాద్ అటవీ అధికారి గురుమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వంగరోనిపల్లి గ్రామానికి చెందిన పిల్లి సాయిలు, జక్కా నరసింహారావు, కదారి అంజయ్య 12వ తేదీ రాత్రి గ్రామ సమీపంలోని అడవిలో విద్యుత్ తీగల ద్వారా కణతిని చంపి, దాని మాంసాన్ని విక్రయించడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో అటవీ అధికారుల బృందం వెళ్లి పట్టుకున్నట్లు ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు. నిందితులను అరెస్టు చేసి విచారణ అనంతరం కల్వకుర్తి సబ్ జైలుకు బుధవారం రాత్రి తరలించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి డిప్యూటీ రేంజ్ అధికారి వాణి కుమారి, ఖాజా మైనుద్దీన్, నాగేశం, శారద తత్ర అధికారులును రేంజ్ అధికారి గురుమూర్తి అభినందించినట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇసుక ట్రాలీ పట్టివేత



పట్టుబడిన ఇసుక ట్రాలీ ఆటో

కోయిలకొండ, ఆగస్టు 15 : మండలంలోని పెద్ద వాగు నుంచి అనుమతులు లేకుండా ట్రాలీ ఆటోలో తరలిస్తున్న ఇసుక ట్రాలీని గురువారం పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొన్ని రోజుల నుంచి రాత్రి, పగలు తేడాలేకుండా ఇసుక తరలింపుపై ఫిర్యాదు రావడంతో పోలీసుల దాడులు నిర్వహించి స్టేషన్‌కు తరలించారు.

శవాన్ని పూడ్చనీయడం లేదు

» కలెక్టరేట్ ముందు ధర్నా » ఎస్సై కులం పేరుతో దూషిస్తున్నాడని ఆందోళన

» సీఐ హామీతో ధర్నా విరమించిన గ్రామస్థులు

గద్వాల క్రైం, ఆగస్టు 15 : తమ గ్రామంలో ఉన్న వ్యక్తి మృతి చెందితే ఆ కులానికి చెందిన వ్యక్తి పూడ్చనీయడం లేదని గ్రామస్థులు ఆందోళన చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన గ్రామస్థులపై కేటీ దొడ్డి ఎస్సై కులం పేరుతో దూషిస్తూ అవతలి వ్యక్తులకు వత్తాసు పలుకుతున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు గురువారం ఇర్కిచేడు తండావాసులు ధర్నా నిర్వహించారు. గ్రామస్థులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలోని కేటీ దొడ్డి మండలం ఇర్కిచేడు తండాకు చెందిన గోర్యానాయక్(70) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని పూడ్చేందుకు శ్మశానవాటికలో గుంత తవ్వించి గురువారం అంత్యక్రియలు నిర్వహించేందుకు గ్రామస్థులు వెళ్లగా శ్మశానవాటికకు పక్కన పొలం ఉన్న గోబ్రియానాయక్ అనే వ్యక్తి అడ్డుకున్నాడు. దీంతో గ్రామస్థులందరూ కేటీదొడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఎస్సైకి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించగా తాము చెప్పేది ఏమీ వినకుండా గోబ్రియానాయక్‌ను పోలీస్‌స్టేషన్‌లో ఉండి తమపై దుర్భాషలాడుతూ కులం పేరుతో దూషించారన్నారు. తమపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తుండటంతో శవాన్ని అలాగే ఉంచి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు ధర్నా చేసేందుకు వచ్చామన్నారు. ఎవరైనా చనిపోతే కొన్ని సంవత్సరాల నుంచి అక్కడే పూడ్చుతున్నామని, కావాలంటే అధికారులు వచ్చి పరిశీలించుకోవాలని సూచించారు. కానీ ఇవేమీ వినకుండా ఎస్సై శ్రీనివాస్ తమపై దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి యత్నిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ దాదాపు గంటకు పైగానే కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న సీఐ భీంకుమార్, పట్టణ ఎస్సై శ్రీనివాస్ గ్రామస్థులకు నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. చివరకు సీఐ భీంకుమార్ శుక్రవారం ఇర్కిచేడు గ్రామానికి వచ్చి శ్మశానవాటికకు సంబంధించిన స్థలంపై పూర్తి స్థాయిలో సర్వే, విచారణ చేయించి ఇక ఈ సమస్య మీకు తలెత్తకుండా చేస్తానని, ఇప్పుడు వెళ్లి అంత్యక్రియలు చేయాలని, నేను హామీగా ఉంటానని చెప్పడంతో గ్రామస్థులు శాంతించి, ధర్నా విరమించారు.



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఇర్కిచేడు గ్రామస్థులు

ఈ విషయంపై కేటీ దొడ్డి ఎస్సై శ్రీనివాస్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా శవానికి మొదట అంత్యక్రియలు చేయాలని చెప్పానని, మిగతా విషయాలపై కూడా ఈ స్థలంపై సర్వే చేయిస్తానని చెప్పానని, కులం పేరుతో ఎవరినీ దూషించలేదని కానీ ఇవేమి వారు వినకుండా ధర్నా చేసేందుకు వెళ్లారని వివరణ ఇచ్చారు.

300 మీటర్ల జెండాతో ర్యాలీ

అచ్చంపేట టౌన్, ఆగస్టు 5 : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని అచ్చంపేట నియోజకవర్గంలో వాడవాడలా గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా పట్టణంలో 300 మీటర్ల జెండాతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. గురుకుల పాఠశాలతో పాటు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



300 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

వ్యక్తిపై దాడి : కేసు నమోదు

వడ్డేపల్లి, ఆగస్టు 15 : జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జక్కిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి రాఘవేంద్రపై గురువారం జరిగింది. ఈ దాడికి కారణమైన రంగస్వామి, ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై అయ్యన్న తెలిపారు. పొలం విషయంలో గొడవపడి రాఘవేంద్రపై వారు దాడి చేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

హత్య కేసులో నిందితుడికి రిమాండ్

ఎర్రవల్లి, అగస్టు 15 : జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం మునుగాల గ్రామంలో చోటు చేసుకున్న బాలుడి దారుణ హత్య కేసులో నిందితుడిని అలంపూర్ కోర్టులో హాజరుపరిచి మహబూబ్‌నగర్ జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల బాలుడు రఫీని తన మేనత్త భర్త మౌలాలి బాలుడి తల్లితో పెట్టుకున్న వివాహేతర సంబంధమే హత్యకు గల ప్రధాన కారణమని వివరించారు.

గుర్తు తెలియని శవం లభ్యం

కొల్లాపూర్, ఆగస్టు 15 : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలోని గుండ్లచెరవులో గురువారం గుర్తు తెలియని శవం లభ్యమైంది. కొల్లాపూర్ ఎస్ఐ రుషికేష్ తెలిపిన వివరాల ప్రకారం...కొల్లాపూర్ పట్టణంలోని గుండ్ల చెరువులో 35 నుంచి 40సంవత్సరాల మధ్య వయస్సు గల యువకుడి శవం లభ్యమైందన్నారు. మృతదేహం కుడిచేతి మీద శివనీల అని పచ్చబొట్టు రాసి ఉందని కుడిచేతికి కడెం కూడా ఉందని గుండ్ల చెరువు ఒడ్డు మీద నల్లపు రంగు షార్టు, బూడిదరంగు ఫుల్ టీషర్టు, గోధుమ కలర్ జీన్స్‌పాయింట్, ఫోన్ బుక్కు, సున్నం డబ్బా ఉన్నాయని వివరించారు. సంబంధించిన బంధువులు ఆచూకీ తెలిపిన వారు కొల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ రుషికేష్ పేర్కొన్నారు.

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

అయిజ, ఆగస్టు 15 : జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం కర్నూల్ టీ రోడ్డు సమీపంలో ఉరి వేసుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై విజయ్‌భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన బోయ పెద్ద రాముడుకు 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి సంతానంగా ఓ కూతురు ఉంది. మొదటి భార్య అనారోగ్యం కారణంగా రాముడు ఏపీలోని కర్నూల్ జిల్లా పెద్దకడుమూరుకు చెందిన రాధ(22)ను ఆరు నెలల క్రితం రెండవ వివాహం చేసుకున్నాడు. ఇదే క్రమంలో గది అద్దెకు తీసుకుని ఆమెతో వేరుగా కాపురం పెట్టారు. ఈనెల 14వ తేదీ బుధవారం రాత్రి భర్త ఇంట్లో లేని సమయంలో రాధ చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు కిటికీ ఊచలు తొలగించి ఆమెను కిందకు దించగా అప్పటికే మృతి చెందింది. మృతురాలి తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివాహిత ఆత్మహత్య..



వడ్ల సత్యమ్మ (ఫైల్)

వడ్డేపల్లి, ఆగస్టు 15 : ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మునిసిపాలిటీ పరిధిలోని పైపాడు గ్రామంలో చోటు చేసుకుంది. శాంతినగర్ ఏఎస్సై అయ్యన్న తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్ల సత్యమ్మ(36) రెండు రోజుల క్రితం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. హాస్టల్‌లో చదువుకుంటున్న మృతురాలి పిల్లలు గురువారం ఇంటికి వచ్చి చూడగా తల్లి ఉరి వేసుకొని కన్పించడంతో సమీప బంధువులకు తెలిపారు. సత్యమ్మ ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నాయని మృతురాలి తండ్రి కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మనస్తాపంతో యువకుడు..



శ్రీకాంత్ (ఫైల్)

బిజినేపల్లి, ఆగస్టు 15 : కొంతకాలంగా మనస్తాపంతో బాధపడుతున్న శ్రీకాంత్(23) అనే యువకుడు బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి గురువారం తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని ఖానాపూర్ గ్రామంలో పదేళ్లుగా శ్రీకాంత్ అక్క లీలావతి, బావ సుధాకర్ వద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. తల్లిదండ్రులు పదేళ్ల క్రితం చనిపోవడంతో సొంత గ్రామం తాడూరు నుంచి ఖానాపూర్ గ్రామంలోని అక్క బావల వద్ద ఉంటున్నాడు. కొంతకాలంగా మనస్తాపంగా ఉన్న అతడు ఫారంలోని కోళ్లకు నీళ్లు పెడుతానని వెళ్లి షెడ్‌లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు ఒడిగట్టాడని తెలిపారు. మృతుడి అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మానసిక స్థితి బాగాలేక మహిళ..

మూడేళ్ల క్రితం భర్త చనిపోయి మానసిక స్థితి బాగాలేక ఇంట్లో ఉరేసుకొని మహేశ్వరి(33) అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. గురువారం ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన మృతురాలు భర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లలతో కలిసి మూడేళ్లుగా తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో పాటు భర్త చనిపోయిన వేదన ఒంటరిగా ఉండలేక ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. తల్లి బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతు డబ్బులు మాయం

» ఆందోళనలో మహిళ



మహిళా రైతు తిములమ్మ

గద్వాల, ఆగస్టు 15 : ర్యాలంపాడు రిజర్వాయర్‌లో ముంపునకు గురైన తన పొలం, ఇంటికి పరిహారం అందించాలంటూ జోగుళాంబ గద్వాల జిల్లా ఆలూరు గ్రామానికి చెందిన తిమ్ములమ్మ అనే మహిళ ఈనెల 13వ తేదీన ఆర్డీవో కార్యాలయానికి వచ్చింది. దీంతో కార్యాలయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే కార్యాలయానికి చేరుకున్న పోలీసులు ఆమెను బలవంతంగా బయటకు తీసుకపోయారు. ఈ క్రమంలో పెనుగులాట జరగడంతో తన వెంట ఉన్న రూ.50 వేలు పడిపోయాయని ఆమె వాపోయింది. తాను అప్పు ఇచ్చిన వ్యక్తి తనకు తిరిగి అప్పు కట్టగా దానిని బ్యాంకులో వేయడానికి వెంటే తెచ్చుకున్నానని వివరించింది. పోలీసులు బలవంతంగా వాహనంలో ఎక్కించడం, కొత్త బస్టాండ్ వద్ద తనను బయటకు తోసేయడంతో డబ్బు లు మాయమయ్యాయని ఆరోపించింది. మరుసటి రోజు డీఎస్పీని ఆశ్ర యిస్తే పట్టణ పోలీస్‌స్టేషన్‌కు పంపించారని అక్కడ ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. తన డబ్బులు మాయం కావడానికి అధికారులతో పాటు, పోలీసులే బాధ్యులని విలేకరులకు వివరించింది. ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సీసీ కెమరాలు ఉన్నాయి. పోలీసులు విచారణ చేస్తే మహిళా రైతుకు న్యాయం జరిగే అవకాశం ఉంది.

రాష్ట్రపతి సేవా పతకానికి ఇటిక్యాల ఏఎస్సై ఎంపిక



ఏఎస్సై వెంకటేశ్వర్లు

ఇటిక్యాల, ఆగస్టు 15 : రాష్ట్రపతి సేవా పతకానికి జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల ఏఎస్సై వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. తన పదవీ కాలంలో చేసిన సేవలకు గాను గుర్తింపు సేవా పతకానికి ఆయన ఎంపికయ్యారు. 1989లో పోలీసు ఉద్యోగంలో చేరి కరీంనగర్ జిల్లాలో పనిచేసిన అనంతరం బదిలీపై అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలికి వచ్చారు. అనంతరం అంచెలంచెలుగా ఎదుగుతూ మిడ్జిల్‌లో పనిచేస్తూ ఏ ఎస్సైగా పదోన్నతి పొంది 2020లో ఇటిక్యాలకు పదోన్నతిపై వచ్చారు. తన సుదీర్ఘ కాలంలో చేసిన సేవలకు గాను రాష్ట్రపతి పతకానికి ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా పోరుమామిళ్ల గ్రామం. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వెంక టేశ్వర్లు పట్టుదలతో పోలీసు ఉద్యోగాన్ని సాధించారు.

అచ్చంపేటలో భారీ వర్షం



ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

అచ్చంపేటటౌన్, ఆగస్టు 15: అచ్చంపేట గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పట్టణంలో గత రెండు రోజులుగా తీవ్రంగా ఎండలు ఉక్కపోత ఉండగా గురువారం సాయంత్రం వాతావరణంలో ఒకసారిగా మొబ్బులు ఏర్పడి భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలో ప్రధాన రహదారులన్నీ జలమయ మయ్యాయి. పాతబజారులో వర్షపు నీటితో డ్రైనేజిలన్నీ నిండి రహదారిలో దుకాణ సమముదాయాలను వరద నీరు చేరడంతో వ్యాపారస్థులు అవస్థలు పడ్డారు.

ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

ఉప్పునుంతల, ఆగస్టు 15: మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని పోషమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, రైతుల ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మూడో విడతలో రెండు లక్షల రూపాయల పంట రుణ మాఫీ చేసినందుకు ఈ సందర్భంగా రైతులు, నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అనంతప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, లింగమయ్య, తిరుపతయ్య, భాస్కర్, రైతులు ఉన్నారు.

గౌడ సంఘం మండల కమిటీ ఎన్నిక

బిజినేపల్లి, ఆగస్టు 15 : మండల కేంద్రంలోని ఆర్ఆర్ మినీ ఫంక్షన్ హాల్‌లో గురు వారం మండల గౌడ సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నట్లు ఆసంఘం గౌరవ అధ్యక్షుడు నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా అంతటి వేణుగోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చంద్రగౌడ్, సుదర్శన్ గౌడ్, భగవంత్ గౌడ్‌లు, ప్రధాన కార్యదర్శిగా దామోదర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా శంకర్ గౌడ్, కోశాధికా రిగా శ్రీశైలం గౌడ్, సాంస్కృతిక కార్యదర్శులుగా నారాయణ గౌడ్, కురుమూర్తి గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా సాయి కిరణ్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ గౌడ్, నరేందర్ గౌడ్, తిరుపతయ్య గౌడ్, గౌరవ సలహాదారులుగా మల్లయ్య గౌడ్, రాజేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రామన్ గౌడ్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే మండల మహిళ గౌడ సంఘం కమిటీ అధ్యక్షురాలిగా ప్యాట అమృతమ్మ, ఉపాధ్యక్షురాలిగా నాయిని సంధ్య, ప్రధాన కార్యదర్శిగా శిరీష, కోశాధి కారిగా శ్రీదేవిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులను గౌడ సంఘం సభ్యులు శాలువాలు, పూలమాలతో సత్కరించి అభినందించారు.

గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం



పెంట్లవెల్లిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

పెంట్లవెల్లి, ఆగస్టు 15: గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మాజీ సర్పంచు రామన్‌గౌడ్ ఇంట్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు, మండల కేంద్రాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వారు పేర్కొన్నారు. మాజీ సర్పంచు కోట్ల సురేందర్, కాంగ్రెస్ నాయకులు ఆర్.వెంకటస్వామి, శివశంకర్, గోవిందు, నిరంజన్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

వెన్నచెర్ల పెద్దచెరువును మినీట్యాంక్‌బండ్‌గా మార్చాలి

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 15 : వెన్నచెర్ల గ్రామంలో ఉన్న పెద్ద చెరువును మరమ్మతులు చేపట్టి మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చాలని మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ అన్నారు. గురువారం మైనర్ ఇరిగేషన్ ఈఈ రవీందర్, డీఈలు సత్యనారాయణ గౌడ్, విజయలక్ష్మి, లింగన్న, ఏఈ సుబ్బరాజులతో కలిసి నక్కలపల్లిలోని రచ్చకట్ట దగ్గర వృథాగా వెళ్తున్న 6ఆర్‌లైనింగ్ కాల్వను పెద్దచెరువు కట్టను పరిశీలించారు. నక్కలపల్లి గ్రామంలో 6ఆర్ లైనింగ్ కాల్వ నీరు ఇళ్ల మధ్యలో నుంచి వెళ్తుండటంతో ప్రజలు ఈగలు, దోమల బారిన పడి ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని అధికారులకు మాజీ ఎంపీపీ వివరించారు.

నక్కలపల్లి గ్రామంలో 6ఆర్ లైనింగ్ కాల్వ నీరు లీకేజీ అయి గ్రామంలోకి రాకుండా ఉండటం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అధికారులకు ఆయన సూచించారు. లైనింగ్ కాల్వల మరమ్మతుల కోసం 45లక్షల రూపాయలతో చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే వెన్నచెర్ల గ్రామంలో ఉన్న పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తయారు చేసే విధంగా మరమ్మతులు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పి.చిన్నయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ బి.బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రవికుమార్, నాయకులు వంగ రాజశేఖర్‌గౌడ్, మల్లేష్, భాస్కర్‌రెడ్డి, మల్లయ్య, బైరాముడు, జి.రాంప్రసాద్, రాములు, కొల్లే ఈశ్వర య్య, కొత్తరవీందర్‌రెడ్డి, చింతకుంట శ్రీనివాస్, సుధాకర్, స్వామిరెడ్డి, జి.ఎల్లయ్య, బిచ్చలు, ముచ్చపోతుల శంకర్, ఇరిగదిండ్ల మల్లేష్ తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 15 : ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, మండల కార్యదర్శి చంద్రయ్య, గ్రామపంచాయతీ వర్కర్లు మద్దిలేటి, మల్లయ్య, గౌరమ్మ, రవి, రాజేందర్, మశమ్మ, బాలీశ్వరమ్మ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ దేవాలయం వార్షికోత్సవం

కల్వకుర్తి, ఆగస్టు 15 : పట్టణంలోని గాంధీనగర్‌లో మైసమ్మ దేవాలయం పదవ వార్షికోత్సవాన్ని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాత లక్ష్మీ, రాజేష్‌చారి, కమిటీ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బృంగి వివేకానంద, నరసింహ, శ్రీకాంత్, కృష్ణయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

పంద్రాగస్టు వేడుకలు గురువారం జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలు సంఘాల నాయకులు వేడుకల్లో పాలుపంచుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు.



క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి నివాసం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 15: భారతదేశ స్వాతంత్ర్య వేడుకలు గురువారం జిల్లా కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో తన సతీమణి సరితతో కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహానికి ఎదురుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.

● మాజీమంత్రి నాగం జనార్దన్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాబురావు, కౌన్సిలర్లు సుమలత, నరేందర్, బీఆర్ఎస్ నాయకులు అర్థం రవి, తిమ్మాజిపేట పాండు, గంగాధర్, శ్రీనివాసరావు, పాలమూరు ప్రసాద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

● బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుసిరెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దొడ్ల రాజవర్ధన్‌రెడ్డి, ఎలిమె రాము, ప్రమోద్, చందు తదితరులు పాల్గొన్నారు.

● విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. విశ్రాంత ఉద్యోగులు ప్రభాకర్, బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ ఆవిష్కరించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్, నాయకులు నిరంజన్‌యాదవ్, అరవింద్‌చారి, కొట్ర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

● ఉప్పునుంతల: మండల కేంద్రమైన ఉప్పునుంతలతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం ప్రభుత్వం ప్రైవేట్ కార్యాలయాలు యువజన సంఘాలు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి నాగేందర్, సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి బిక్కునాయక్, వెలుగు కార్యాలయం వద్ద మండల మహిళా సమాఖ్య కార్యదర్శి భారతి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో సునిత, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సునిత జాతీయ జెండా ఎగురవేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు అనంతరెడ్డి, నర్సింహరెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

● అమ్రాబాద్: అమ్రాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్‌కే రావుస్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సృజన్ బాలచందర్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శంకర్ నాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ మదన్ మహన్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్, అంబేద్కర్ విగ్రహం వద్ద ఎల్లస్వామి, గాంధీ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శి మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల వద్ద జెండాను ఎగురవేశారు.

● చారకొండ: ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. చారకొండ మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, అదేవిధంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కేసీ ప్రమీల, ఎంపీడీవో కార్యాలయంలో ఇసాక్‌హుసేన్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మంజుభార్గవి, పశు వైద్యశాలలో డాక్టర్ శివకుమార్, పోలీస్‌స్టేషనల్‌లో ఏఎస్ఐ ఇబ్రహీం, మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం బాలచందర్, జడ్పీ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి, ఎస్సీ వసతి గృహంలో వార్డెన్ పాండు నాయక్, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్‌రాంగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు కొండల్‌గౌడ్, జగన్‌మోహన్, కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్‌గౌడ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్‌గౌడ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ముస్తాప ముజ్జుబాయి, మండల మైనార్టీ అధ్యక్షుడు సత్తార్, ఎంపీవో వెంకటేష్, వీఎల్‌వో షేక్‌మదార్, ఏపీవో లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● బిజినేపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో, సచివాలయాల్లో, కమ్యూనిటీ, యూత్‌క్లబ్‌ల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మువ్వెన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ బాల్ రాజు గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రమాదేవి, తహసీల్దార్ కార్యాలయంలో జనుంపల్లి శ్రీరాములు, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నీతిరెడ్డి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యనిర్వాహక కార్యాలయంలో డీఈ గోవింద్ నాయక్, జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్, ఆర్ఏఆర్ఎస్‌లో ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి, కేవీకేలో కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈవో భాస్కర్ రెడ్డి, మండల సమాఖ్యలో అధ్యక్షురాలు తిరుపతమ్మ, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీల్లో కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేసి పోరాటయోధులను స్మరించుకున్నారు. ఎంపీడీవో కతలప్ప, పర్యవేక్షకులు కృష్ణయ్య, ఎంపీవో నరసింహులు, డీటీ రవికుమార్, ఆర్ఐ బాల్ రాజు, సీఈవో రవీదర్, ఏపీఎం రజిత, పీఏసీఎస్ డైరెక్టర్లు నవీన్ రెడ్డి, దామోదర్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, నరసింహ రెడ్డి, గంగనమోని రాములు, అనిల్ గౌడ్, నరేందర్ గౌడ్, మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, వెంకటస్వామి, గోవిందు రామకృష్ణ, పి.నగేష్, ఈర్ల శ్రీకాంత్ ఉన్నారు.

● పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోలు, గోప్లాపూర్, కొండూరు, మంచాలకట్ట తదితర గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పెంట్లవెల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రభాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ నాయకులు మల్లేశ్వరంలో కృష్ణానది మధ్యలో ఉన్న ఐలాండ్‌పై జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహయాదవ్, మాజీ సర్పంచు సువర్ణమ్మ, గోపాల్, కాంగ్రెస్ నాయకులు రామన్‌గౌడ్, రవి, బాలరాజు, నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

● ఊర్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాల్లోని పాఠశాలలు, యువజన సంఘాలు 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయా చోట్ల ప్రభుత్వ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావు, తహసీల్దార్ చెన్న కిష్టన్న, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్ నాయక్, ఎస్ఐ వీరబాబు, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మురళి మోహన్ గౌడ్ ఆనంద్, మాజీ సర్పంచులు మ్యాకల శ్రీనివాసులు, కొమ్ము రాజయ్య, నాయకులు గిరి నాయక్ వహీదొద్దిన్, మనోహర్ రెడ్డి, రవీందర్, అభిషేక్, భాస్కర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

● వంగూరు: ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. వంగూరులో విద్యార్థులచే ఏడు వందల మీటర్ల జాతీయ పతాకంతో ప్రభాతభేరి ప్రధాన విధుల గుండా తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు గాంధీజీ, భరతమాత, వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. తహసీల్దార్ కార్యాయలం వద్ద కిరణ్మయి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ మహేందర్, అంబేద్కర్, పూలే విగ్రహాల వద్ద ఆ సంఘం నాయకుడు మీసాల స్వామిలతో పాటు ఆయా కార్యాలయాల వద్ద అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఉప్పలపహాడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొని క్రీడా సామాగ్రికి గాను రూ.5 వేలు విరాళంగా ఇచ్చారు. కస్తూరి ఫౌండేషన్ వారి సహకారంతో కంకణాల నర్సిరెడ్డి, హెచ్ఎం తుమ్మల సురేందర్‌రెడ్డి కలసి విద్యార్థులకు నోట్ బుక్కులను పంపిణి చేశారు.

● మన్ననూర్: అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో స్వాతంత్ర వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండుగను చేసుకున్నారు. ఐటీడీఏ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి పీవో రోహిత్ గోపిడి, అటవీ డివిజన్ కార్యాలయం వద్ద ఎఫ్‌డీవో రామమూర్తి, ఐటీఐ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ లక్ష్మణ స్వామి, సాంఘిక సంక్షేమ గురుకులం వద్ద ప్రిన్సిపాల్ రూపాదేవి, పీటీజీ గురుకులం వద్ద ప్రిన్సిపాల్ గోవర్ధన్, జీసీసీ వద్ద మేనేజరు సంతోష్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి భీముడు నాయక్, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ గౌతమ్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద సంక్షేమాధికారి తిరుపతమ్మ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

● లింగాల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట తవితా రాణి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆంజనేయులు, పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ జగన్మోహన్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎదుట ప్రిన్సిపాల్ బాలస్వామి, సింగిల్ విండో కార్యాలయం ఎదుట చైర్మన్ జంబుల హనుమంతురెడ్డి జెండా ఎగురవేశారు. అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు ఎదుట జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

● పెద్దకొత్తపల్లి: తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఎండి.యూసుఫ్‌అలీ, ఎంపీడీవో కార్యాలయం వద్ద నాగేంద్రం, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సతీష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర డాక్టర్ విజయ్‌కుమార్, సింగిల్ విండో దగ్గర చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మండల మహిళా సమాఖ్య దగ్గర ఏపీఎం అరుణ, విద్యుత్‌సబ్‌స్టేషన్ దగ్గర ఏఈ ప్రదీప్‌గౌడ్, ఉన్నత పాఠశాల దగ్గర హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌నాయక్, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ కుర్మయ్య, మల్లేష్, ఆర్ఐ వెంకటేశ్, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనరసింహగౌడ్, ఏపీవో మంజుల, ఈవో రామ్మోహన్ రెడ్డి, నాయకులు దబ్బ ఎల్లయ్యశివశంకర్, టీఏలు వెంకటేశ్, మణిరాం తదితరులు పాల్గొన్నారు.

● కల్వకుర్తిటౌన్ : పద్మశాలి సంఘం భవనంలో సంఘం అధ్యక్షుడు నాగుల వెంకటేశ్వర్లు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఇందిరానగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ సైదులుగౌడు, యువజ్యోతి యువజనసంఘం సభ్యులు, కాలనీవాసులు, బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బోడ నర్సింహ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆనంద్ జెండా ఆవిష్కణ చేశారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రిన్‌పాల్ జయమ్మ జెండాను ఆవిష్కరించారు. ఆయా శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



మల్లేశ్వరంలో కృష్ణానది మధ్యలో ఉన్న ఐలాండ్‌పై జాతీయ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



మన్ననూరు అటవీ డివిజన్ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎఫ్‌డీవో రామమూర్తి

వృద్ధులకు అండగా ప్రభుత్వం

కల్వకుర్తి: వృద్ధులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని డీడబ్ల్యూవో పీబీఎస్, కో-మేనేజ్‌మెంట్‌లో నిర్వహిస్తున్న ప్రభుత్వ వృద్ధాశ్రమంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వృద్ధులకు దుస్తులను, టవల్స్, దుప్పట్లు, ఇతర వస్తువులను, పండ్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిరాదరణకు గురైన వృద్ధులను చేరదీసి వృద్ధాశ్రమంలో చేర్పించాలని సూచించారు. వృద్ధాశ్రమానికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కల్వకుర్తి ఎస్ఐ జి.మాధవరెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ జిల్లెల రాములు, రాకేష్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాంపర్వతాలు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, నాయకులు లక్ష్మారెడ్డి, వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్య, హోమ్ కో ఆర్డినేటర్ పద్మమ్మ, అసిస్టెంట్ హోమ్ కో ఆర్డినేటర్ పరమేష్, సిబ్బంది, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

● కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితోపాటు పలు చోట్ల ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోర్టులో న్యాయాధికారి శ్రీదేవి, మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎడ్మ సత్యం, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ఆర్డీవో ఎస్.శ్రీను జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇబ్రహీం, పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్‌తలసాని జనార్దన్‌రెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సర్కిల్ కార్యాలయంలో సీఐ నాగార్జున, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మాధవరెడ్డి, అదేవిధంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాల భవనాల ముందు జాతీయ జెండాలను ఎగురవేశారు. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, పలువురు కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

అచ్చంపేట/టౌన్: 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురష్కరించుకొని అచ్చంపేట నియోజకవర్గంలో వాడవాడలా గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు జాతీయ జెండా ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మాధవి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళిమోహన్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ హేమలత, ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ప్రసాద్‌తో పాటు ప్రభుత్వ బాలుర వసతి గృహంలో మల్లయ్య జాతీయ జెండా ఎగురవేశారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా రహదారిలో ప్రధాన కూడలిలో ఆయా పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు జాతీయ జెండా ను ఎగురవేశారు. అంతకు ముందు పాఠశాలల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు.



క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

కొల్లాపూర్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలను కొల్లాపూర్ మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. కొల్లాపూర్ జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఇన్‌చార్జి ప్రధాన జూనియర్ సివిల్ న్యాయాధికారి ఆర్‌వీఎస్ ఎస్.మిథున్‌తేజ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కోర్టు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయాధికారి మాట్లాడారు. అదే విధంగా బార్ అసోసియేషన్ భవనంపై బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి జాతీయ జెండా ఎగురవేశారు. కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు పి.నాగరాజు జెండా ఆవిష్కరించారు. కొల్లాపూర్ మునిసిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య కౌన్సిలర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, బీజేపీ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ కే.మహేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కొల్లాపూర్ మునిసిపల్ కార్యాలయం వద్ద మునిసిపల్ చైర్‌పర్సన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మునిసిపల్ కౌన్సిలర్లు, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసన్, మునిసిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల రాందాస్ ఆధ్వర్యంలో వేడుకల్లో ఎస్ఐ రుషికేష్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఎస్ఐ రుషికేష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలతోపాటు పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల ముందు స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కొల్లాపూర్ మండల పరిధిలోని కుడికిళ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వేడకల్లో భాగంగా విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, నోటు బుక్కులు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నివాస గృహం ముందు జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ, సీపీఐల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్ఐడీ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాఠశాల వెబ్‌సైట్‌ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు.



కొల్లాపూర్ మునిసిపల్ కార్యాయలం వద్ద చిన్నారి విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చైర్‌పర్సన్ మేకల రమ్య, కౌన్సిలర్లు

ప్రతిభకు పురస్కారాలు

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 15: భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలకు చెందిన 127 మంది ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వీరికి ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి పురస్కారాలు అందజేశారు.



ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్



చిన్న ఓబులేష్, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి



శ్రీధర్‌రావు, ఈఈ, ఐబీ, ఇన్‌ఫ్రా, నాగర్‌కర్నూల్



గోవిందరాజులు, జిల్లా విద్యాధికారి



శ్రీరాములు, తహసీల్దార్, బిజినేపల్లి



సి.భాస్కర్, జూనియర్ అసిస్టెంట్, రిజిస్ట్రేషన్ శాఖ, నాగర్‌కర్నూల్



మీర్ అహ్మద్ అలీ, నయాబ్ తహసీల్దార్, తాడూరు



ఎండి.మాసూమ్, ఆర్ఐ, తహసీల్ ఆఫీస్, నాగర్‌కర్నూల్




సి.రాధ, జూనియర్ అసిస్టెంట్, ఆర్డీవో ఆఫీస్, నాగర్‌కర్నూల్



ఎండీ ఇబ్రహీం, తహసీల్దార్, కల్వకుర్తి



కె.అనిత, నయాబ్ తహసీల్దార్, కల్వకుర్తి



వి.సురేష్, జూనియర్ అసిస్టెంట్, ఊర్కొండ



శారద, ఓఎస్, ఆర్డీవో ఆఫీస్, అచ్చంపేట



యూసూఫ్ అలీ, తహసీల్దార్, కొల్లాపూర్



శ్రీనివాసులు, హెచ్‌ఈ, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆఫీస్, అచ్చంపేట



జ్యోతి, ఎంపీ హెచ్ఎస్ (ఎఫ్), తాడూరు



పి.హేమలత, డీఈఈ, ఎంబీ ఇన్‌ఫ్రా, అచ్చంపేట



ఎస్.సాయిక్రిష్ణ, డీఈఈ, ఎంబీ, ఇన్‌ఫ్రా, అచ్చంపేట



లింగస్వామి, అసిస్టెంట్ హైడ్రాలజిస్టు, జిల్లా భూగర్భ జలశాఖ



సేవా పతకం అందుకుంటున్న నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్